నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం 21, డిసెంబర్ 2023 పేజీలు: 04

# అభం శుభం తెలియని ఆ చిన్నారులు ఏ పాపం చేశారో?

## భద్రాచలం నుండి అచ్చంపేటకు వలస బాట

- గూడు లేదు, గుడ్డ లేదు నివాసానికి గణేశుడు మండపాలే దిక్కు..
- హక్కును చేర్చుకునేవారు లేక ఆకలితో అలమటిస్తున్న ఓ కుటుంబ దీనస్థితి
- నేటి తరంలో చదువుకు దూరమవుతున్న ఆ చిన్నారులు?
- ఆధార్, రేషన్ లేక పస్తులు ఉంటున్న వైనం..
- పాత ఇనుప సామాన్‌తో పూట గడుస్తుంది?
- కన్నీటి పర్యంతమైన దినాస్థితిలో ఉన్న ఆ కుటుంబం
- సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఏమైనట్లు..

2లో..



## రాణీ రుద్రమ దేవి వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని..

# స్త్రీ శక్తిని చాటుతున్న ఓరుగల్లు నారీమణులు



వరంగల్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 20:

**రాణి రుద్రమదేవి** వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న ఆ నారీమణులు పరిపాలనలో వారి ప్రత్యేకతను చాటుతున్నారు.ఇది పాలకుల ప్రయోగమా..? అని సందేహం కలుగుతోంది. ఆ జిల్లాలో అతివల పాలన ఎలా కొనసాగుతుంది..? మహిళల సారథ్యంలో ఆ జిల్లా ప్రగతిపథం వైపు అడుగులు వేస్తుంది. పోరాటాల పురిటిగడ్డ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇప్పుడు మరో చారిత్రక పరిపాలనకు వేదికైంది. రాణీ రుద్రమదేవి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న అతివలు పరిపాలనలో స్త్రీ శక్తిని చాటుతున్నారు. బహుశా దేశంలో ఏ జిల్లాకు లేని ఓ చరిత్ర ఇప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లా సొంతం చేసుకుంది. ఇక్కడ అంతా అతివలే సారథులు. అధికారులు, ప్రజాప్రతినిధులలో 80 శాతం మహిళలే..

తెలంగాణ రాష్ట్ర కేబినెట్‌లో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు దక్కగా, ఆ ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, సురేఖ వరంగల్ జిల్లా వాసులే కావడం విశేషం. ఈ ఇద్దరు మహిళా ఫైర్ బ్రాండ్‌లు పేరుంది. ఇప్పుడు ఆ మిగతా 2లో..



## దాతలు సహకరిస్తే

# కిలిమంజారోను అధిరోహిస్తా..

### సాయం కోసం గిరిజన విద్యార్థి ఎదురుచూపు

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 20

**ఎవరెస్టు లాంటి** శిఖరాలను అధిరోహించేందుకు విద్యార్థులు సాహసాలు చేస్తూనే ఉంటారు..ఇలాంటి సాహసమే ఇటీవల మన తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల పదర మండలం చిట్లంకుంట గ్రామానికి చెందిన మిగతా 2లో..



## రాణీ రుద్రమదేవి వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని.. స్త్రీ శక్తిని చాటుతున్న

# ఓరుగల్లు నారీమణులు..

(మొదటిపేజీ తరువాయి..)

ఇద్దరూ రాష్ట్రంలోనే స్పెషల్ అట్రాక్షన్‌గా మారారు. పరిపాలనలో వారి ప్రత్యేకతను చాటుకుంటున్నారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో వరంగల్ జిల్లా నుండి సీతక్క, సురేఖ, యశస్విని రెడ్డి ముగ్గురు మహిళలు గెలుపొందగా ఇద్దరు మహిళా ఫైర్ బ్రాండ్ లు మంత్రులయ్యారు. 26 ఏళ్ల అతిచిన్న వయస్సులో ఎమ్మెల్యే అయిన యశస్వినిరెడ్డి అసె%శీ%బ్లీలో స్పెషల్ గా మారారు. ఇక తెలంగాణలో రెండో అతి పెద్ద నగరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా గుండు సుధారాణి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో మొత్తం ఆరు జిల్లాలు ఉన్నాయి.. వాటిలో మూడు జిల్లాల కలెక్టర్లు మహిళలే. వరంగల్ జిల్లా కలెక్టర్ గా ప్రావీణ్య రెడ్డి, హనుమకొండ కలెక్టర్ గా స్నిక్తా పట్నాయక్, ములుగు కలెక్టర్ ఇళా త్రిపాఠి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అదనపు కలెక్టర్లు ఐదుగురు మహిళా ఐఏఎస్ అధికారులే కావడం విశేషం. మరోవైపు జిల్లా జడ్జి కూడా స్త్రీ మూర్తే కావడం మరో విశేషం. జస్టిస్ రాధాదేవి ప్రస్తుతం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా, జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇక, వరంగల్ టీఎస్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కూడా మహిళే కావడం విశేషం. శ్రీలత ప్రస్తుతం ఆర్టీసీ ఆర్ఎం గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు..

మరోవైపు ఉమ్మడి వరంగల్ పరిధిలోని నాలుగు జిల్లా పరిషత్ చైర్ పర్సన్లుగా మహిళలే సారథ్యం వహిస్తున్నారు. వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా గండ్ర జ్యోతి, మహబూబాబాద్ జెడ్పీ చైర్ పర్సన్‌గా హిమ బిందు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ గా శ్రీహర్షిని , ములుగు జెడ్పీ చైర్ పర్సన్‌గా బడే నాగజ్యోతి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీళ్ళేకాదు మూడు జిల్లాల జెడ్పీ సీఈఓ లు, నాలుగు మున్సిపాలిటీ ల చైర్ పర్సన్‌లు కూడా మహిళలే కావడం విశేషం. మామునూర్ పోలీస్ ట్రైనింగ్ క్యాంప్ ప్రిన్సిపాల్‌గా పూజా ఐపీఎస్ అధికారిని బాధ్యతలు నిర్వహిస్తున్నారు..

ఇలాంటి ప్రముఖులే కాదు.. స్థానిక సంస్థల్లోనూ మహిళలు వారి సత్తా చాటుతున్నారు. గ్రామాల్లో వారి మార్క్ ప్రదర్శిస్తున్నారు. ఇక ఉద్యోగులలోనూ మహిళలదే పైచేయి. వరంగల్ జిల్లాలో 2,306 మంది మహిళా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. హనుమకొండలో 3,213 మంది, ములుగు జిల్లాలో 1,124 మంది, జనగామ జిల్లాలో 1,185 మంది, మహబూబాబాద్ జిల్లాలో 2,040 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో1,075 మంది మహిళా ఉద్యోగులు ఉన్నారు.

ఇందుగలరు అందు లేరను సందేహం వలదు అన్నట్లు.. అన్ని విభాగాలలో మహిళలే సారథులుగా వరంగల్ ఉమ్మడి జిల్లా పరిపాలనా పగ్గాలు వారి చెక్కు చేతుల్లో పెట్టుకొని నడిపిస్తున్నారు. రాణీ రుద్రమదేవి వారసత్వాన్ని చాటుతూ స్త్రీ శక్తిని చాటుతున్న ఈ నారీ మణులు అన్ని రంగాల్లో సక్సెస్ సాధిస్తారని ఆశిద్దాం..

## అభం శుభం తెలియని ఆ చిన్నారులు

# ఏ పాపం చేశారో?





**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, డిసెంబర్ 20:**

ప్రస్తుత టెక్నాలజీ కాలంలో ప్రభుత్వాలు పాలకులు విద్యా రంగంలో ప్రతి ఒక్కరు కష్టపడి చదివి మంచి ప్రయోజకులుగా ఎదగాలని దృఢ సంకల్పంతో క్షేత్రస్థాయిలో విద్యపై దృష్టి సారించి నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు క్షేత్ర స్థాయిలో కృషి చేస్తున్నారు. అభం శుభం తెలియని ఆ చిన్నారులు చదువుకు ఆమడ దూరంలో ఉండడం పట్ల ఫోకస్ న్యూస్ స్వయంగా మంగళవారం అక్కడికి వెళ్లి ఆరా తీయడం జరిగింది. ఆ చిన్నారులు కడు పేదరికంలో ఉన్న తల్లిదండ్రుల కడుపులో పుట్టడమే వారు చేసుకున్న శాపమా..? నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని గత ఆరు సంవత్సరాల క్రితం భద్రాచలం నుండి పొట్టకూటి కోసం వలస బాట పట్టిన భద్రాచలానికి చెందిన గండి కోట భారతి ఆమె భర్త వెంకటేశులు అచ్చంపేట పట్టణంలో రోడ్లపై కాలం వెళ్లదీసుకుంటూ ఎక్కడ చోటు దొరుకుతే అక్కడ రోజులు గడిపేస్తున్న వైనం ఒకటి రెండు సంవత్సరాల వరకు అచ్చంపేట ఆర్టీసీ బస్టాండు సమీపంలో చెట్ల కిందనే కాలం వెళ్ళదిస్తూ గడిపేసామని కన్నీటి పర్యంతంతో బోరున విలపిస్తూ కడుపేద రికంలో ఉన్న భారతి ఆవేదన వెల్లుబుచ్చుకున్నారు.

### ఉండడానికి గూడు లేదు తినడానికి సరిగ్గా తిండి లేదు..

పొట్ట చేత పట్టుకొని అచ్చంపేట పట్టణానికి గత ఆరు సంవత్సరాల క్రితం రావడం జరిగిందని భారతి, వెంకటేష్ భార్య భర్తలు ఫోకస్ న్యూస్ తో తమ గోడును వెళ్ళవచ్చుకున్నారు. మాకు నలుగురు సంతానం, ముగ్గురు మగ పిల్లలు, ఆడ పిల్ల అని తెలిపారు. తలదాచుకోవడానికి ఎక్కడ ఉండాలో ఎలా బ్రతకాలో తెలియక ఆ అభాగ్యులు కనీసం ఉండడానికి చిన్న గూడు లేదు, తినడానికి తిండి లేక ఎన్నో రోజులు పిల్ల పాపలను పస్తులు ఉండవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అచ్చంపేట నడిబొడ్డులో మా స్థితిగతులు ఎంతోమంది చూసి చెల్లించి ఆ పూటకు అయ్యో పాపం అని కొంతమంది అన్నప్రసాదం అందించే వారిని తెలిపారు. ప్రస్తుతం అచ్చంపేట పట్టణంలోని సాయిరాం థియేటర్ సమీపంలో గణేష్ విగ్రహ మండపాల దగ్గర తలదాచుకుంటున్నామని తెలిపారు.

### నేటి తరంలో ఆ ఎదుగుతున్న చిన్నారులు చదువుకు దూరమై..

ప్రస్తుత టెక్నాలజీ యుగంలో ఉన్న మనం అన్ని రంగాలలో ప్రభుత్వాలు ప్రోత్సహించి ముందుకు తీసుకెళుతున్నప్పటికీ అవి ఆచరణలో పెట్టడంలో సంబంధిత శాఖ వారు పూర్తిగా విఫలమవుతున్నారని చెప్పవచ్చు. అచ్చంపేట నడిబొడ్డులో ఆకలికి అలమటిస్తూ, చదువుకు దూరమవుతూ, చినిగిన అంగీ, లాగులతో ఉంటున్న ఆ చిన్నారులను పట్టించుకునే నాధుడే కరువయ్యారా..... అసలు చదువుకునే వయసులో ఇనుప సామాన్లు సేకరించి వచ్చిన డబ్బుతో అమ్మానాన్నలు కన్న పిల్లల కడుపు నింపుతూ ఆపసోపాలు పడుతున్నరు. బాల కార్మికులుగా మారకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో వారి పర్యవేక్షణ ఏమైనట్లు అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

......తెలంగాణ రాష్ట్రంలో వీళ్లకు గుర్తింపు లేదా....... తెలంగాణ రాష్ట్రంలో ఆధార్, రేషన్ తదితర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఆ కడుపేదరికంలో ఉన్న వారిని గుర్తించడంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారా.....? లేక వీరిని సమాజంలో నుండి వెలివేశారా అన్న ప్రశ్న మొదలవుతుంది. కనీసం రేషన్ కార్డు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యం ను కొనుక్కొని మూడు పూటల కడుపునిండా తిండి తింటారని పట్టణ ప్రజలు వాపోయారు. ఇప్పటికైనా దయనీయ పేదరికంలో జీవనం కొనసాగిస్తున్న ఆ అభాగ్యులను హక్కున చేర్చుకునే బాధ్యత సంబంధిత అధికారులపై ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.






## దాతలు సహకరిస్తే

## కిలిమంజారోను

# అధిరోహిస్తా..

(మొదటిపేజీ తరువాయి..)

మూడవత్ జైరామ్‌తో పాటు జమ్మూ కాశ్మీర్, ఉత్తర ండ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, సిక్కిం రాష్ట్రాల నుండి సుమారు 30 మంది విద్యార్థులు నార్త్ సిక్కింలో ఉన్న - 22 అనే శిఖరాన్ని అధిరోహించారు..5300 మీటర్లు (17,300 ఫీట్స్) ఎత్తున ఉన్న - 22శిఖరం అధిరోహించి ఆ శిఖరం పై మన భారతీయ జెండా ఎగరవేసిన సన్నివేశం చాలా ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగించిందన్నారు. దక్షిణ ఆఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించడానికి తనకు అవకాశం వచ్చిందని, దాతలు ముందుకు వచ్చి అవకాశం కల్పించాలని మన దేశ కీర్తి ప్రతిష్టలను నిలుపుతానని అన్నాడు..దానికి మూడున్నర లక్షలకు పైగా ఖర్చు అవుతుంది కావున దాతలు సహాయం చేసినట్లయితే మన తెలంగాణ ప్రతిష్టతో పాటు దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తెస్తానని పేదరికంలో ఉన్నానని జయరాం దాతలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను ఆర్థిక సాయం చేయాలని వేడుకుంటున్నాడు.. దాతలు సహాయం చేయాల్సిన ఫోన్ పే నంబర్ 8309 417487, పేరు మూడవత్ జయరాం..



# నల్లమల్ల అడవుల్లో ప్రైవేటు ఉద్యోగి శవం లభ్యం

- పలు కోణాల్లో దర్యాప్తు చేపడుతున్న దోమల పెంట పోలీసులు
- ఈనెల 16న ఇంట్లో నుండి బయటికి వెళ్లిన ప్రభాకర్ నల్లమల్లలో శవమై కనిపించాడు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, డిసెంబర్ 20:**

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నల్లమల్ల అడవుల్లో హైదరాబాద్కు చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగి మృతి చెందిన సంఘటన నల్లమల్ల లో చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన దోమలపెంట ఎస్సై వీరమల్ల తెలిపిన వివరాల ప్రకారం బెట్టి ప్రభాకర్ 34 అనే యువకుడు హైదరాబాద్ కు చెందిన వారిగా గుర్తించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. దోమల పెంట గ్రామానికి 9 కిలోమీటర్ల సమీపంలోనీ ఎత్తైన లోయ లో శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన ఘాటు రోడ్డు కు ఒక కిలోమీటర్ దూరంలో అడవిలో మరణించడం జరిగిందని తెలిపారు. ఇట్టి విషయం అటవీశాఖ అధికారులు తెలపడంతో సంఘటన స్థలానికి ఎస్సై, పోలీసులు, ఫారెస్ట్ బృందం అక్కడికి



చేరుకున్నారు. సంబంధించిన వివరాల ప్రకారం మృతుడు ప్రభాకర్, హైదరాబాద్ పోచారం పిఎస్ పరిధిలో ఈనెల 16వ. తేదీన మిస్సింగ్ అయినట్లు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. మృతుడు ప్రభాకర్ ఫైనాన్షియల్ ప్రాబ్లం వల్లనే మృతి చెంది వుంటారని తెలిపారు. మృతుడి స్వస్థలం ఘట్కేసర్ గ్రామం, ప్రస్తుతం హైదరాబాదు లోని అన్నాజిగూడ రాజీవ్ గృహకల్ప లో నివాసం ఉంటున్నారని ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నరాన్నరు. ఈనెల ఈనెల 16వ తేదీన ఇంట్లో నుండి బయటకు వెళ్లి 19వ తేదీన శ్రీశైలం అడవుల్లో మృతి చెందినట్లుగా పోలీసులు ధృవీకరించారు. మృతున్ని అమ్రాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం



నిర్వహించారు. తధానంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని చెప్పడం జరిగిందన్నారు. ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వీరమల్ల తెలిపారు.

# అడవుల రక్షణ అందరి బాధ్యత



**ఉమ్మడి అమ్రాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 20:**

అమ్రాబాద్ మండలంలోని వటవర్లపల్లి గ్రామపంచాయతీ లో బుధవారం గ్రామ సర్పంచ్ చత్రు నాయక్అధ్యక్షతన అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అడవులను రక్షించుకోవడం మనందరి బాధ్యత వేసవికాలం లో ఆకులు రాలి గడ్డి ఎండుకపోవడంతో అడవిలో మంటలు రావడం జరుగుతుందని అటవీ ఉత్పత్తులకు సేకరణ కోసం వెళ్లే వ్యక్తులు అడవిని ఎలాంటి హాని కలిగించవద్దని అడవులను కాపాడుకుంటేనే సకాలంలో వర్షాలు పడతాయని పర్యావరణాన్ని కాపాడుకోగలం అని చెట్లను నరకడం మూగ జీవులను జంతువులను వేటాడితే చట్టరీత్యా కటిన శిక్షలు ఉంటాయని, నల్లమల అడవి ప్రాంతంలో మంటలు వచ్చిన సమయంలో అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని అడవి ప్రాంతంలో ప్లాస్టిక్ నివారణ కూడా మనందరి బాధ్యత అని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.అడవులు దట్టంగా ఉన్నాయని పశువుల కాపరులు లోపలికి వెళ్ళకూడదని తగిన జాగ్రత్త వహించాలని గ్రామపంచాయతీ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ మంజుల, వాసవి, గ్రామ కార్యదర్శి రాంబాబు, వార్డు సభ్యులు శ్రీను నాయక్, రమేష్ సాలమ్మ బీట్ ఆఫీసర్లు తేజశ్రీ, రాజేశ్వరి, శిల్ప, మాధవరెడ్డి ముత్యాలు, శరత్ గ్రామ ప్రజలు కర్నాటి శ్రీనివాస్ ,పరమేశ్వర్, నంద లాలయ్య, పత్యా నాయక్ ,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తమ ప్రభుత్వం మత సామరస్యాన్ని కాపాడుతుంది: సీతక్క

- సచివాలయంలో క్రిస్మస్ వేడుకలలో మంత్రి సీతక్క

**హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 20:**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మత సామరస్యాన్ని కాపాడుతుందని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం సచివాలయం క్రిష్టియన్ ఎంప్లాయిస్ అసోసియన్ ఆధ్వర్యంలో సచివాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్య వైద్యరంగాలలో కొనియాడదగిన సేవలను క్రైస్తవులు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో క్రైస్తవులకు రక్షణ కల్పిస్తామని, ప్రజలందరూ, శాంతి, సోదరభావంతో మెలగాలని కోరారు. ఈ వేడుకలకు ముఖ్య వక్తగా విచ్చేసిన ఎడ్వర్డ్ విలియమ్స్ క్రిస్ట్ మస్ కేక్ ను కట్ చేశారు. అనంతరం ఏసు ప్రభువు బోధించిన శాంతి సూత్రములను ప్రజలందరూ ఆచరించలని కోరారు. ఈ కర్యక్రమంలో ప్రోటోకాల్ డైరెక్టర్ అరవిందర్ సింగ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి విజయకుమార్, తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియోషన్ ప్రెసిడెంట్ లాల్ బహదూర్ శాస్త్రి, వైస్ ప్రెసిడెంట్ చిట్టిబాబు, సభ్యులు సువర్ణరాజు, శశిభూషన్, ప్రేమలీల, దేవరాజు, విక్రమ్, మనోరమ, స్వామినాథన్, వసంత్ విప్లవ్, జేకబ్ రాస్ తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి కొండా సురేఖ ఔదార్యం

**హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 20:**

బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారి వైద్యానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరించనుంది. ఇందుకోసం మంత్రి కొండా సురేఖ చేసిన కృషి ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని హామినిచ్చారు. వివరాల్లోకి వెళితే హన్మకొండ జిల్లాలోని రెడ్డి కాలనీకి చెందిన మొహమ్మద్ నసిమ్, అహమద్ దంపతులకు ఇద్దరు అబ్బాయిలు. చిన్న అబ్బాయి మొహమ్మద్ ఆదిల్ అహమద్ కొంత కాలంగా బొన్ క్యాన్సర్‌తో బాధ పడుతున్నారు.. లక్షల్లో వైద్యం చేయించలేక పేదరికంతో బాధపడుతున్న ఆ కుటుంబం మంత్రి కొండ సురేఖను కలిసి వారి భాదను ఏకరుపెట్టింది. చలించిపోయిన మంత్రి కొండ సురేఖ వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి సమస్య తీవ్రతను తెలియజేశారు. వెనువెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు చెప్పి వారికి అయ్యే ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని హామీ ఇచ్చారు. పేద ప్రజల వైద్యానికి మన ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆపదలో ఉన్న రోగులను ఆదుకునేందుకు అన్ని విధాల అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మన ప్రభుత్వం పని చేస్తుందని ఆర్థిక స్థోమత కారణంగా ఎవరు దిగులుపడవద్దని వారికి మన ప్రజా ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి అండగా ఉన్నారని మంత్రి సురేఖ భరోసానిచ్చారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ప్రజా వైద్య సమస్యల దృష్ట్యా ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# నాటు సారాతో పట్టుబడ్డ యువకుడు

- కేసు నమోదు, బైక్ సీజ్..

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ డిసెంబర్ 20:**

అక్రమంగా నాటు సారును తరలిస్తున్న యువకుడిపై ఎక్సైజ్ శాఖ అధికారులు కేసు నమోదు చేసి, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ శాఖ సిఐ కృష్ణయ్య తెలిపారు. అచ్చంపేట మండల పరిధిలోని ఎక్సైజ్ శాఖ బృందంతో రూట్ వాచ్ నిర్వహిస్తుండగా అచ్చంపేట మండల పరిధిలోని గుంపనిపల్లి సమీపంలో ద్విచక్ర వాహనంపై పది లీటర్ల నాటుసాలను తరలిస్తుండగా పట్టుబడం జరిగిందని సీఐ తెలిపారు. అక్రమంగా సారాను తరలిస్తున్న సేవ్య గ్రామం నక్కర్ల పెంట తండాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. యువకుడు పై కేసు నమోదు చేసి బైక్ సీజ్ చేయడం జరిగిందని మంగళవారం ఒక ప్రకటనతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు బాలరాజ్, సతీష్ కుమార్, ఎక్సైజ్ శాఖ బృందం పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిటిసి అనురాధ

**ఉమ్మడి అమ్రాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్) -డిసెంబర్ 20:**

అమ్రాబాద్ మండలం కుమ్మరోని పల్లి గ్రామానికి చెందిన పంచలింగాల మల్లయ్య మంగళవారం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆర్థిక సహాయం అందజేసిన అమ్రాబాద్ మండల %గూజ% డాక్టర్ అనురాధ ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరైన మదిర మండల కాంగ్రెస్ నాయకులు

**నేటి ఫోకస్ న్యూస్,డిసెంబర్ 20,మాగి ముఖేష్,ప్రతినిధి:**

చిలుకూరు గ్రామంలో రావిరాల వీరాంజనేయులు నాగమణి దంపతులు కుమార్తె తోండల గోపవరం పంచాయతీ జూనియర్ సెక్రెటరీ విజయలక్ష్మి ప్రణీత్ దంపతుల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ చిలుకూరు గ్రామ సర్పంచ్ నిడమానూరి సంధ్య మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ బండారు గంగయ్యా బండారు వంశీ సాకే మల్లికార్జున రావు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన పారిశ్రామికవేత్త మల్లాది వాసు

**నేటి ఫోకస్ న్యూస్,డిసెంబర్ 20,మాగి ముఖేష్,ప్రతినిధి:**

రాష్ట్ర నూతన ఉప ముఖ్యమంత్రిగా,ఆర్థిక,విద్యుత్ శాఖల మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్కని మంగళవారం నాడు హైదరాబాదు మల్లు భట్టి విక్రమార్క నివాసంలో మల్లాది వాసు కలిసి అభినందనలు తెలిపారు.అదేవిధంగా ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారిగా తన కుమారుడి మల్లాది యశ్వంత్ సారిక రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినందుకు భట్టి విక్రమార్కకి మల్లాది వాసు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో మధిర పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# బోనకల్ మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

- వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా దేగల వేలాద్రి (ప్రజా జ్యోతి)
- కార్యదర్శిగా భూక్య శ్రీనివాసరావు(కెరటం),



**నేటి ఫోకస్ న్యూస్, డిసెంబర్ 20- మాగి ముఖేష్ ప్రతినిధి:**

మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కేంద్రలో పనిచేస్తున్న పత్రికా విలేకరులు సమావేశం అయ్యారు.సమావేశంలో మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా దేగల వేలాద్రి (ప్రజా జ్యోతి ),కార్యదర్శిగా భూక్య శ్రీనివాసరావు(కెరటం),గౌరవ అధ్యక్షుడిగా బానోత్ శ్రీనివాసరావు (నేటి శుభోదయం)కోశాధికారిగా షేక్ బాజీ షరీఫ్ (ఆదాబ్ హైదరాబాద్) వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ నాగుల్ మీరా (టైమ్స్ ఆఫ్ వార్త)ఉపాధ్యక్షులుగా మందా సత్యనందం(ప్రజావాణి),యార్లగడ్డ శ్రీనివాసరావు(జనంసాక్షి),సహాయ కార్యదర్శిలుగా వెంగళ గౌతం (నిజం),ఎస్కే పెంటు సాహెబ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే సభ్యులుగా మరసకట్ల సంజీవరావు (పోలీస్ నిఘ),ఎస్.కె మదర్ సాహెబ్ (జన సముద్రం),మాగి ముఖేష్ (నేటి ఫోకస్ న్యూస్) టి.రమేష్ (ప్రజావాక్యం),ఎన్ రాజశేఖర్ (అక్షరం) ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ అందరం సమిష్టిగా కలిసిమెలసి ప్రెస్ క్లబ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేదుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో మండలంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్‌లో ఫుడ్ ఫెస్ట్

**ఉమ్మడి మెదక్, (నేటి ఫోకస్ న్యూస్)-భామిని రఘుపతి, 20 డిసెంబర్:**

సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణంలో సెయింట్ మేరీస్ పాఠశాలలో ఫుడ్ పేస్ట్ స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాలలో ఫుడ్ పేస్ట్ నిర్వహించడం జరిగినది ఈ యొక్క పాఠశాలలో ముఖ్య అతిథులుగా శ్రీమతి స్వప్న మరియు మధు గారు హాజరైనారు పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లలు ఎటువంటి ఆహారము తీసుకోవాలి ఎటువంటి ఆహారం తీసుకోకూడదు మంచి ఆహారము తీసుకోవడం వల్ల ఏ ఏ ప్రయోజనాలు ఎటువంటి లాభాలు ఉంటాయి ఎలా సత్ఫలితాలు అందిస్తుంటాయి ఆరోగ్యంగా ఉంటారు ఇలాంటి తీసుకోవడం వల్ల ఎదుగుదల ఎలా ఉంటుంది మన యొక్క ఆలోచనలు ఎలా ఉంటాయి మన యొక్క శరీరము చురుగ్గా ఉంటుంది ఇలాంటి లాభాలు చాలా ఉన్నాయి అని తెలిపారు వంటల్లో ఉన్నటువంటి మెలుకువలు గురించి అవగాహన పెంచుకుంటారని ఆహారపు అలవాట్లు తెలుసుకొని ఆరోగ్యకరమైన జీవితము గడపాలని సూచించారు. అంతేకాకుండా ఈ కార్యక్రమం వలన భవిష్యత్తులో హెూటల్ కోర్స్ చేసేవారికి చాలా చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ముఖ్య అతిథి సప్న గారు మాట్లాడుతూ తను కూడా ఇదే పాఠశాలలో చదివానని ఇలాంటి చేయడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యము కృషి పట్టుదల క్రమశిక్షణ పెరుగుతుందని కార్యక్రమంలో పాల్గొన్నటువంటి విద్యార్థులను అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ రాబర్ట్, ఫాదర్ పీటర్,ప్రియాంక కవిత, గాయత్రి, సరళ, ఆంజనేయులు, విటల్,జ్యోతి, కళావతి, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు







